19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 27 జులై 2025 పేజీలు : 8

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా

### -ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 26:** లైంగిక వేధింపులు, గృహహింసకు, అత్యాచార%శీ% కు గురైన బాధితులకు న్యాయ, వైద్య, సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శనివారం ల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భరోసా సెంటర్ పని తీరు, బాదిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు, సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పొక్సో, అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్నిరకాల -2లో

### ప్రతి ప్రభుత్వ పాఠశాలలో

## ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తా

### -వందలాది మంది టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బండి సంజయ్





**చురకలు విలేఖరి చిగురుమామిడి జులై 26:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పనిచేస్తూ హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలోనే నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్ ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్ లో 'స్టీల్ బ్యాంక్' ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి సమాజానికి తనవంతుగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని కోరారు. మోదీ స్ఫూర్తితో తాను 'మోదీ గిఫ్ట్' పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తుండటం సంతోషంగా ఉందన్నరు. అతి త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ బ్యాగు, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ తో కలిపి 'మోదీ కిట్స్' ఇవ్వబోతున్నా. ప్రతి ఏరియాలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో -2లో

### శాతవాహనలో అభివృద్ధి కార్యక్రమాలు

## ప్రారంభించిన మంత్రి పొన్నం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 26:** శాతవాహన విశ్వవిద్యాలయంలో పరిపాలన భవన మొదటి అంతస్తులో పరీక్షల విభాగం కొరకు నిర్మించిన భవన్నాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్. విశ్వవిద్యాలయంలో అంతర్గత నీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి 2.10 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపనతో పాటు కొత్తగా మరమ్మతులు చేసిన సెమినార్ హాల్ ను ప్రారంభించి మాట్లాడుతూ 2008 లొ దాదాపు 200 ఎకరాలు సేకరించి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించామని పార్లమెంట్ సభ్యుడిగా ఉండి కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా పూర్తి చేశామని, కొత్త కోర్సుల కోసం, ప్రాంగణాల కోసం ప్రయత్నించామని మరలా కాంగ్రెస్ ప్రభుత్వమే హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, కరీంనగర్ క్యాంపస్ లొ న్యాయ కళాశాలను ఫార్మసీ కళాశాల్లో ఎం ఫార్మసీ ఈ విద్యా సంవత్సరానికి తెచ్చుకొన్నామన్నారు. పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సు తెచ్చామని అధికారములో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా కరీంనగర్ జిల్లాను విద్యలో ముందుంచటానికి ప్రయత్నం చేసానని ఇప్పుడుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీల ఏర్పాటుతో తెలంగాణలొ విద్యాపరమైన ఆవిష్కరణలు చేస్తున్నామని ఆదర్శ పాఠశాలలు అభివృద్ధికైమాతృభాష, అంతర్జాతీయ భాషైన ఇంగ్లీష్ కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యముగా విద్యార్థులు స్కిల్స్ పెంచుకొని మంచి ఉద్యోగాలు సంపాదించాలని, -2లో

## ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్ గా హైదరాబాద్

### -అప్పటికీ... ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో ఎన్నో మార్పులు
### -సమానత్వ శిల్పులు, హక్కుల సంరక్షకులు న్యాయవాదులు
### -వృత్తిగా కాదు... సమాజం పట్ల బాధ్యత'చూడాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 26.** ప్రపంచ యవనికపై తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తున్న హైదరాబాద్ 'ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్' గా మారుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్ నెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ది గ్రాండ్ మాస్టర్ 2025 %-% హైదరాబాద్ ఎడిషన్' ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఒక న్యాయవాదిగానే నా ప్రస్థానం మొదలయ్యింది. ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చాను. అప్పటికీ... ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో అనేక మార్పులొచ్చాయి. ముఖ్యంగా టెక్నాలజీ వినియోగం గణనీయంగా పెరిగింది. ఏఐ ఆధారిత న్యాయ పరిశోధన, వర్చువల్ కోర్టు రూమ్‌లు, రియల్ టైమ్ కేసు ట్రాకింగ్, ఈ-ఫైలింగ్ లాంటివి అందుబాటులోకొచ్చాయి' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. న్యాయవాదులు కేవలం కోర్టు అధికారులు మాత్రమే కాదని, సమానత్వాన్ని అందించే వాస్తు శిల్పులు, రాజ్యాంగం దేశ ప్రజలకు ప్రసాదించిన హక్కులకు సంరక్షులని కొనియాడారు. 'ఇప్పుడు న్యాయవాదులు అంటే కేవలం న్యాయ నిపుణులు -2లో

### కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో

## ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు

### -ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ
### -కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ
### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, జులై-26:** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ -2లో

## సీజనల్ వ్యాధులపై సమన్వయ కమిటీ సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (26):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హరీష్ కుమార్ ఆధ్వర్యంలో,మండల తహసిల్దార్ వరప్రసాద్ సమక్షంలో సీజనల్ వ్యాధులపై సమన్వయ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో తహసిల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న వేళ ఆరోగ్య శాఖ మరియు సంబంధిత శాఖల సిబ్బంది సహకారంతో వ్యాధుల నియంత్రణకు కృషి చేయ్యలన్నారు.డాక్టర్ హరీష్ కుమార్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న వేళ నీరు నిలువ ఉండి దోమల వ్యాప్తి పెరిగి మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు , చికెన్ గున్యా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కలుషిత నీరు త్రాగడం వల్ల వాంతులు వీరేచనాలు వ్యాపించే అవకాశం ఉంటుందని అందుకే క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, డ్రై డే ప్రాముఖ్యత. రక్షిత మంచి నీరు మొదలైన వాటి గురించి గ్రామస్థాయిలో ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం ,ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ లు, పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధుల నివారణకు కృషి చేయాలని సుచించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయభాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్, ఆర్ ఐ రమేష్, రేవంత్ ,సూపర్వైజర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం తనిఖీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (26):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హరీష్ కుమార్ శనివారం కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల,ఎస్సి హస్టల్ ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పరిసరాలను పరిశీలించి అనంతరం విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. డాక్టర్ హరీష్ కుమార్ మాట్లాడుతూ విధ్యర్దుల కు వేడి వేడి ఆహారం అందించాలన్నారు.వర్షాలు కురుస్తున్న వేళ నీరు నిలువ ఉండి దోమల వ్యాప్తి పెరిగి మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు , చికెన్ గున్యా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కలుషిత నీరు త్రాగడం వల్ల వాంతులు వీరేచనాలు వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. సిబ్బంది పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, డ్రై డే ప్రాముఖ్యత. రక్షిత మంచి నీరు మొదలైన వాటి గురించి విద్యార్థులకు అవగాహన చేయాలని వ్యక్తిగత పరిశుభ్రత పై దృష్టి సాధించాలని అన్నారు.ఈకార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ విజయభాస్కర్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేదిలేదు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 26:** రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలతోపాటు అసత్య ఆరో పణలు చేసిన హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చట్టరీత్యా తగుచర్యలు తీసుకోవాలని జగిత్యాల మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీకాంత్ రావు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నాయకులు, హీరోయిన్ల ఫోన్ ట్యాప్ చేస్తున్నట్లు,రాత్రి 2 గంటలకు ఏ హీరోయిన్ వద్దకు వెళ్ళేది అందరికి తెలుసంటూ రాష్ట్ర సీఎం పై కౌశిక్ రెడ్డి చేసిన అసత్య, అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ఫోన్ ల ట్యాపింగ్ చేసిందేవరో త్వరలో తేలుతుందని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం దొంగే దొంగ, దొంగ అన్నట్లు కౌశిక్ రెడ్డి వాఖ్యలు ఉన్నాయని,ఎమ్మెల్యే స్థాయి మరిచి ఒక సీఎం పై లేని పోని ఆరోపణలు చేయడం సహించరానిదని, మరోసారి ఇలాంటి అసత్య ప్రచారంచేస్తే ఊరుకునేది లేదని శ్రీకాంత్ రావు హెచ్చరించారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (26):** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి సీనియర్ సివిల్ మెజిస్ట్రేట్ నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సంజివ్ అధ్యక్షతన మండల న్యాయ సేవాదికార సంస్థ సౌజన్యంతో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు మెట్ పల్లి సీనియర్ సివిల్ మెజిస్ట్రేట్ నాగేశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా మెజిస్ట్రేట్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో కలిగి తమ హక్కులు అనుభవిస్తూనే బాధ్యతలను కూడా నిర్వర్తించాలన్నారు. వివిధ రకాల చట్టలగురించి విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా యువత గంజాయి లాంటి మత్తు పదార్తాల జోలికి వెళ్లకుండా చక్కగా చదువుకొని జీవితంలో పైకి ఎదగలన్నారు.బెట్టింగ్ ఆప్,ఆన్లైన్ మోసాలు,సైబర్క్రైమ్ తదితర నేరాల గురించి విద్యార్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్,ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్,పి.పి చెట్లపెల్ళి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు దయాకర్ వర్మ,జిల్లపెళ్ళి రాందాస్,మన్నే గంగాధర్,మగ్గిడి వెంకటనర్సయ్య,కోటగిరి వెంకటస్వామి, వడ్డెపల్లి శ్రీనివాస్, గడ్డం ప్రశాంత్ రెడ్డి, రాజేందర్ రావ్,వొజ్జెల శ్రీనివాస్, రాంపెల్లి జగన్,అలాల శంకర్, సంఘం సాగర్,శేఖర్,శ్రీధర్ రెడ్డి, రాజశేఖర్, సుధాకర్,చింతకుంట శం కర్, అజయ్ రెడ్డి,రాజేందర్ , పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి రిటైర్డ్ ఫంక్షన్

**-నేడు డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి రిటైర్డ్ ఫంక్షన్**



జగిత్యాల : జగిత్యాల జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, పోరండ్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్నం రాంరెడ్డి పదవీ విరమణ అభినందన కార్యక్రమం ఆదివారం కలదని ఎన్నం రాంరెడ్డి తెలిపారు. పదవి విరమణ కార్యక్రమం జగిత్యాల లోని రెడ్డి ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్, డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం రఘు శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, కవ్వ లక్ష్మారెడ్డి, రాష్ట్ర కమిటీ కార్యదర్శి బి. శ్యాం, డిటిఎఫ్ సీనియర్ నాయకులు హాజరవుతున్నారనీ రాంరెడ్డి వివరించారు.జగిత్యాల బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది ఎం జనార్దన్ రెడ్డి రెడ్డి సంఘం అధ్యక్షులు కోప్పర వెంకట్ రెడ్డి తదితరులు హాజరవుతున్నారనీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాంరెడ్డి కోరారు.

# బీమాతో రైతుల్లో ధీమా

**-సీనియర్ సిటీజేన్స్ రైతులనూ రైతు బీమా లో చేర్చాలని వినతులు**



**జగిత్యాల :** మరణించిన రైతు కుటుంబాలకు రైతు బీమా ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలుస్తోంది.ఈ పథకాన్ని మరో సంవత్సరం పొడిగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ధీంతో 2025-2026 సంవత్సరంకు గాను వచ్చే నెల ఆగస్టు 15 నాటికి ప్రస్తుత రైతు బీమా పథకంలోని జాబితాలోని రైతుల పేర్లను రెన్యూవల్ చేయడం,కొత్త వారి పేర్లను నమోదు చేయడం,అర్హత వయసు నిండిన వారిని జాబితాలో నుంచి తొలగించే ప్రక్రియను వ్యవసాయాధికా రులు చేపట్టినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో ఈ రైతు బీమా పథకానికి 19 ఏళ్ల నుంచి 59 ఏళ్ళ వారే అర్హులు కాగా,60 నుంచి 80 ఏళ్ల వరకున్న సీనియర్ సిటీజేన్స్ అయిన రైతులను సైతం ఈ బీమా పథకంలో చేర్చాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరుతున్నారు.ఈ మేరకు ఆయన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు హైదరాబాద్‌లో వినతిపత్రం సమర్పించారు.

**రైతు బీమా పథకం ఇలా...**

19 నుంచి 59 ఏళ్ల వయస్సు వారే అర్హులు కాగా ప్రభుత్వమే ఎల్ఐసికి సామూహిక బీమా చేయించి ప్రీమియం చెల్లిస్తోంది.బీమా లో నమోదైన రైతు ఏ కారణంతో మృతి చెందినా సంబంధించిన మండల వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే వివరాలు పంపుతారు.ధీంతో రూ.5 లక్షల బీమా పరిహారం సొమ్మును రైతు నామినీ బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. బీమా పథకం ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో 4,729 మంది రైతులు మృతి చెందగా రూ.229.6 కోట్ల పరిహారం మృతి చెందిన రైతుల కుటుంబాలకు అందించారు.

**బీమా పథకంలో సీనియర్ సిటిజెన్లనూ చేర్చాలి.**

**-సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్.**

రైతు భరోసా పోర్టల్ ప్రకారం జగిత్యాల జిల్లాలో 2.48 మంది రైతులున్నారు.కాగా బీమా పథకంలో మాత్రం ఆ సంఖ్య తక్కువగా ఉంది.జిల్లాలో ఏటా రైతు బీమా పథకంలో నమోదు అవుతున్న వారి సంఖ్య పెరుగుతుండగా...ఇంకా ఈ పథకంలో చేరని అర్హులైన దాదాపు 20 వేల సీనియర్ సిటిజెన్లయిన 60 నుంచి 80 వరకున్న రైతులను ఈ సారి చేర్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతిపత్రం సమర్పించాము.

## పూర్వ ప్రాథమిక విద్య పిల్లల మేధోశక్తిని పెంపు

చురుకలు ప్రతినిధి మెట్ పల్లి, జూలై 26 : పూర్వ ప్రాథమిక విద్య పిల్లల మేధోశక్తిని పెంచుతుంది అని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ అన్నారు.మెట్ పల్లి ఐసిడిఎస్ ఆఫీస్ ప్రాజెక్టులో భాగంగా పట్టణంలోని కాశీ భాగ్ అంగన్వాడి సెంటర్ లో కార్యక్రమం లో భాగంగా అంగన్వాడి టీచర్ అనురాధ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా నీలం రంగును పరిచయం చేయడం జరిగింది. సూపర్వైజర్ ప్రతిభ మాట్లాడుతూ ఈ విధంగా కలర్లను వస్తువులతో ఆకట్టుకునేలా చేసి బోధిస్తే పిల్లల మేధోశక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందని అన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జన్మదిన వేడుక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 26 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించా రు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, గంగ్ర శ్రీకాంత్ రావు, బందెల ఉదయ్ గౌడ్, మెరుగు నరేష్ గౌడ్,పూ దరి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,గుమ్ముల వెంకటేష్, బోడకుంటి రాజయ్య, ఎలగందుల సంతోష్, ఆకుల సుమన్ గౌడ్, వనపర్తి గిరిదర్, మేడి మల్లేష్, ఎనగందుల నరేష్, గుమ్ముల అజయ్, మన్నే జితేందర్, వేముల ప్రవీణ్, రాకేష్, సిరిపురం కృష్ణ, గుంత చిరు, తిరుకోవెల రత్నాకర్, కొండ్రా రవి, గుమ్ముల రాకేష్, రంగు అజయ్, సూర గణేష్, సూర అరవింద్, మెరుగు ప్రవీణ్, ప్రశాంత్, బిల్లకూరి తిరుపతి, కొప్పుల ప్రవీణ్, పందిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో గుంతలమయమైన వెల్గటూర్ బస్సు స్టాండ్.



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 26.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని బస్సు స్థాండ్ వరుసగా కురుస్తున్న వర్షాలకు గుంతలు ఏర్పడి బురద మయమయ్యింది. దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గుంతల్లో నీరునిలిచి దోమలు, ఈగలు ముసురుకోవడంతో బస్సు స్థాండు లో ప్రయాణికులు కూర్చోవాలంటేనే భయపడుతు న్నారు. సంబంధిత అధికారులు బస్సు స్టాండ్ ఆవరణలో ఏర్పడ్డ గుంతలు పూడ్చి బురదమయం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మెట్ పల్లి క్లబ్ పై విచారణ వాయిదా



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూలై 26:** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మెట్ పల్లి క్లబ్ పై విచారణ నిమిత్తం శనివారం జిల్లా కోఆపరేటివ్ అధికారి మనోజ్ కుమార్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మెట్ పల్లి క్లబ్ వారసులు, క్లబ్ బాడీ మెంబర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మెట్పల్లి క్లబ్ వారసులు 30 మంది హాజరు కాగా, క్లబ్ బాడీ మెంబర్ల నుండి అధ్యక్షుడు ఒక్కరే హజరు కావడంతో విచారణను జిల్లా కోఆపరేటివ్ అధికారి మనోజ్కుమార్ మంగళవారానికి వాయిదా వేశారు. విచారణకు మెట్పల్లి క్లబ్ బాడీ మెంబర్లు, వారసులు పూర్తి ఆడిట్ డాక్యుమెంట్స్తో హజరుకావాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, శాశ్వత సభ్యత్వ వారసులు పాల్గొన్నారు.

# గీతకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం



**చురకలు విలేఖరి జగిత్యాల, జూలై, 26:** మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన గీతకు గత కొద్దిరోజులుగా భార్యాభర్తల వివాదాలు గొడవలు జరిగాయని, ప్రస్తుతం భర్తతో విడిపోయి ఉంటుందని భర్తతో విడిపోయేటప్పుడు ఒక పాప ఉన్నప్పటికీ తల్లికి తెలవకుండా గీత తమ్ముడు తన పాపను కిడ్నాప్ చేసి గీతను భయభ్రాంతులకు గురిచేస్తూ గీత తమ్ముడు అధికారులను చేత పట్టుకొని తన కూతుర్ని ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. గీతకు అటు తల్లి గారి నుండి సపోర్టు లేక, ఇటు అత్తమామల నుండి, సపోర్ట్ లేక ప్రస్తుతం సఖీ కేంద్రంలో తల దాచుకుంటుంది. సామాజిక సేవలో ముందుంటున్న ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ గురించి తెలుసుకొని గీత ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ అధ్యక్షులు ఐలేని శ్రీనివాస రావు సంప్రదించగా వెంటనే స్పందించిన శ్రీనివాసరావు మంచిర్యాల, జగిత్యాల, పెద్దపెల్లి, సభ్యులను సఖి కేంద్రానికి వెళ్ళమని పరిస్థితులను అడిగి తెలుసుకోమని ఆదేశించారు. శ్రీనివాస్ రావు ఆదేశాలనుసారంగా సఖి కేంద్రానికి చేరుకున్న సభ్యులు గీతను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గీతకు అండగా ఉంటామని,మనోధైర్యాన్ని నింపి,న్యాయం జరిగే వరకూ పోరాడుతామని, ఇలాంటి పరిస్థితి ఎవరికి రాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఎన్హెచ్ఆర్సి సభ్యులు హామీ ఇచ్చారు. అనంతరం రాజేంద్రప్రసాద్ బాధితురాలకు అవసరమయ్యే రెండు జతల దుస్తులు సొంత ఖర్చులతో అందజేశారు. ఈ కార్యక్రమం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి,సౌమ్యశ్రీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరేష్, జగిత్యాల జిల్లా మహిళా విభాగం కన్వీనర్ శైలజ, మహిళా విభాగం జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ సాతారం పద్మ, జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ములుగురి బాలాజీ, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, బీర్పూర్, జులై 26 :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం బీర్ పూర్ మండలానికి చెందిన 583 మంది లబ్ధిదారులకు మంజూరైన తెల్లరేషన్కార్డులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందించారు. అనంతరం మండలానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి, 10 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబాకర్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం చిత్రవేణిగూడెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను పునః ప్రారంభించి, గ్రామానికి చెందిన చిత్రం గంగారాంకు దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన రూ.50వేల చెక్కును అందించారు. అనంతరం ఇందిరానగర్ గ్రామంలో రూ.5లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావు, డిఈవో రాము, తహసీల్దార్ సుజాత, ఎంపిడివో భీమేష్, ఎంఈవో నాగభూషణం, నాయకులు రమేష్. మహిపాల్రెడ్డి, మారుతి, ప్రభాకర్, సుశిన్, అర్విండ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం మెరుగైన సేవలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 26 :** భక్తుల సౌకర్యార్థం మెరుగైన సేవలు అందిస్తామని ధర్మపురి శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ లు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్ సూచనలతో దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు శనివారం నుండి ఆలయంలో భక్తులకు అందించే ఉచిత అన్నదాన సంఖ్యను పెంచుతున్నట్లు తెలిపారు. ప్రతి సోమ, బుధ, గురు, శుక్రవారాల్లో 200 మందికి బదులుగా 300 మందికి, ప్రతి మంగళ, శని, ఆదివారాల్లో 300 మందికి బదులుగా 500 మందికి ఉచిత అన్నదానానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం విచారణ కౌంటర్ను ఆలయంలో ఏర్పాటు చేశామని, భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ ధర్మకర్తలు ఎదులపురం మహేం దర్, బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, అర్చకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, బీర్పూర్, జులై 26:** సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలను శనివారం మాజీ మంత్రి జీవన్రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ మోత్కురు ప్రసాద్ గౌడ్, మాజీ జడ్పిటిసి భూక్య సరళ సురేందర్ నాయక్, మాజీ ఎంపిటిసి ఎండి. ఇబ్రహీం, నాయకులు తిరుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, వెంకన్న, ఆసాది హరీష్, శ్రీనివాస్, శంకర్, పురుషోత్తం, ప్రభాకర్, రమేష్, మల్లన్న, సన్నీ, సుబ్రహ్మణ్యం, మహేష్ తదితరులున్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష పుష్పార్చన

**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 26:** కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణ మాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవ బడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శుక్రవారం ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన నిర్వహించామని ఆయన తెలిపారు. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసమని, లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దగా ఉవాచ తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమేమన్నారు. ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని కటుకం గణేష్ వెల్లడించారు. శ్రావణ సోమవారం, మంగళవారం, శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదేనని వివరించారు. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం. ఈ శ్రావణమాసం లోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు.అంతేకాక శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం. మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కటుకం గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహనా కలిగి ఉండాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 26:** విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహనా కల్గి ఉండాలని జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించిన పోలీస్ పాఠశాల కార్యక్రమాన్ని శనివారం ట్రాఫిక్ ఎస్ఐ ఆద్వర్యంలో గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ పిల్లలకు సమాజం లో జరిగే సామాజిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుందనే ఉద్దేశంతో పోలీస్ పాఠశాల కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.




ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు ,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు ,సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత, రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్రస్తుత%శీ% డిజిటల్ అరెస్ట్ , జాబ్ ఫ్రాడ్ , సైబర్ స్లావరీ, సైబర్ స్టాకింగ్ ,ఏపీకే ఫైల్స్ ను ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారని, వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. విద్యార్థులు తమ దృష్టి కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుంధతి, ట్రాఫిక్ సిబ్బంది సంతోష్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 26:** వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ



గండ్ర శ్రీకాంత్ రావు, బిసి సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదరి రమేష్, ఏఎంసి డైరెక్టర్ జూపాక ప్రవీణ్,గుమ్ముల వెంకటేష్, బోడకుంటి రాజయ్య, వెలగందుల సంతోష్, ఆకుల సుమన్ గౌడ్, వనపర్తి గిరి పటేల్, మేడి మల్లేష్, ఎనగందుల నరేష్, గుమ్ముల అజయ్, మన్నే జితేందర్, వేముల ప్రవీణ్, రాకేష్, సిరిపురం కృష్ణ, గుంత చిరు, తిరుకోవెల రత్నాకర్, కొండ్రా రవి, గుమ్ముల రాకేష్, రంగు అజయ్, సూర గణేష్, సూర అరవింద్, మెరుగు ప్రవీణ్, ప్రశాంత్, బిల్లకూరి తిరుపతి, కొప్పుల ప్రవీణ్, పందిరి వెంకటేష్ పాల్గొన్నారు.

### ఆర్ఎంపీ, పిఎంపి సంఘానికి విరాళం

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 26:** ధర్మపురి మండల ఆర్ఎంపి, పిఎంపి సంఘాభివృద్ధికి బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రామ్ సుధాకర్ రూ.10 వేల విరాళాన్ని అందించారు. శనివారం విరాళాన్ని బిజెపి నాయకులు గాజు భాస్కర్, బెజ్జరపు లవన్, బండారు లక్ష్మణ్ లు ఆర్ఎంపీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి,పిఎంపీ అధ్యక్షుడు వేముల నరేశ్, కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఎంపి,పిఎంపి గౌరవ అధ్యక్షుడు సిరికొండ అశోక్, కుంబాజి గంగాధర్, ఆకుల రాజలింగం,బొడ్డు కిషన్,ఆనంతుల లక్ష్మణ్,కొంక వరప్రసాద్,బీజేపీ నాయకులు తీరమ్మదాస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేత అరెస్టు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 26:** గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసిన జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. శనివారం జగిత్యాల పట్టణంలోని ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద జగిత్యాల టౌన్ ఎస్ఐ రవికిరణ్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో నడుచుకుంటూ వస్తున్న ఓ వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టగా, అతను జగిత్యాల పట్టణానికి చెందిన సయ్యద్ యూసుఫ్గా గుర్తించారు. విచారణలో సయ్యద్ యూసుఫ్ జగిత్యాలకు షాదాబ్ నుండి గంజాయిని కొనుగోలు చేసి ఇతరులకు విక్రయించేందుకు వెళ్తున్నట్లు తెలిపాడు. సయ్యద్ యూసుఫ్పై కేసు నమోదు చేసినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.

### నవదోయ సీటు సాధించిన విద్యార్థినికి అభినందన



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జులై 26 :** కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన సరిపెల్లి అభినయ అనే విద్యార్థిని నవోదయలో సీటు సాధించింది. శనివారం విద్యార్థిని అభినయను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినయకు ఎమ్మెల్యే సత్యం రూ.2వేల సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం జీవన్ రెడ్డి, తిరుపతి, శ్రవణ్, విజయ్, జలపతిరెడ్డి, అడ్డగట్ట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూలై 26 :** మెట్ పల్లి పట్టణంలోని ఏకలవ్యనగర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నితిన్ చారిటేబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం డా. ఆనంద్ బాబు టై, బెల్టులు, నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు


**-పొంచివున్న ప్రమాదం**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 26:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ వెళ్లే దారి సమీపంలో 11కే,వి విద్యుత్ లైన్ వైర్లు జనావాసాల మధ్య చేతికి అందేలా క్రిందికి వేలాడి ఉండడం తో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందో నని ప్రజలుభయపడుతున్నారు. పోలీస్ స్టేషన్ తోపాటు, ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యం అధిక సంఖ్యలో ప్రజల రాకపోకలు కొనసాగుతాయి.ఏమరుపాటున పెద్ద వాహనాలు రోడ్డుపక్కకు వెళితే పెద్ద ప్రమాదమే జరుగు తుంది. ఇలాంటి పరిస్థితిలో సంబంధిత విద్యుత్ అధికారు లకువిన్నవించినా పట్టించుకోకపోవడం శోచనీయం.ఇప్పటికైనా వెంటనే ఇట్టి విద్యుత్ లైన్ తీగల ను సరిచేసి ప్రమాదం జరగకుం డా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ

**-విషయం తెలుసుకొని విస్తు పోయిన పంచాయతీ కార్యదర్శి**
**-పోలీస్ స్టేషన్లో ఫోర్జరీ సంతకం పై ఫిర్యాదు**



**చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 26:** గ్రామ పంచాయితీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలో వెలుగు చూసింది. ఆ గ్రామ పంచాయితీ కార్యదర్శి గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని పైడిపల్లి గ్రామంలో తన ప్రమేయం లేకుండానే ఇళ్ల రిజిస్టర్ తో పాటు బ్యాంక్ లోన్ల కోసం పంచాయతీ కార్యదర్శి గంగాధర్ కు తెలియకుండానే దొంగ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి తన సంతకం ద్వారా నూతన, అలాగే పాత ఇళ్ల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ లో స్లాట్ బుక్ చేసుకుని పంచాయతీ కార్యదర్శి సంతకంతో. ఇంటి వివరాలు, పంచాయతీ ధ్రువీకరణ పత్రాలు సంబంధించిన రశీదు లు తయారు చేసి వాటికి ఆధార్ తో పాటు ఇతర పత్రాలు జత చేసి.వాటి పై పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి దాని ద్వారా పైడిపల్లి గ్రామానికి చెందిన క్యాతం బుచ్చయ్య ఇంటి నంబర్ 1-86 సంబంధించిన నంబర్ తో జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ రిజిస్టర్ కాగా రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్ జిరాక్స్ తన వద్దకు వచ్చిందని అట్టి డాక్యుమెంట్ తన సంతకంతో ఫోర్జరీ అయ్యిందని తెలుసుకొని కార్యదర్శి గంగాధర్ విస్తుపోయానని తెలిపారు. ఇవ్వే కాకుండా తన ఫోర్జరీ సంతకాల తో గ్రామంలో చాలా మంది బ్యాంక్ ల్లో లోన్లు కూడా తీసుకున్నారని.పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ విషయం పై శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**-కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్**



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 26:** వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ శనివారం పలువార్డుల్లో పర్యటించి, శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించారు. ఆ భవనాలలో నివసిస్తున్న వారిని వెంటనే భవనాలను ఖాళీ చేయించి, మున్సిపల్ అధికారులు భద్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు అమూల్యమైనవని, శిథిల భవనాల వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు మేము చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలంతా సహకరించాలని కోరుతున్నామని తెలిపారు. భద్రమైన భవనాల్లోకి తాత్కాలికంగా ఉండేందుకు సూచనలు ఇవ్వబడినట్లు తెలిపారు. అలాగే శిథిల భవనాలను మరమ్మతులు చేసుకోవాలన్నా, లేకపోతే పూర్తిగా కూల్చేయాలని నోటీసులు జారీ చేయబడినట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మున్సిపాలిటీ ముందస్తు చర్యలు తీసుకుంటోందని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిపిఓ ప్రవీణ్ ,సిబ్బంది, స్థానిక వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు నారాయణ రెడ్డి కన్నుమూత



**చురకలు విలేఖరి, నిజామాబాద్, జూలై, 26:** మెట్రో ఈవినింగ్స్ జిల్లా ప్రతినిధి: సీనియర్ పాత్రికేయులు తిమ్మాపూర్ ఎం. నారాయణ రెడ్డి 24వ తేది గురువారం రోజున ఉదయం నిజామాబాద్ లో మృతిచెందారు. పాత్రికేయ రంగంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు పొందిన పాత్రికేయుడిగా రాణించిన నారాయణ రెడ్డి నిజాయితీ, నిబద్ధతతో, నిజాల నిగ్గు తేల్చాలని పత్రిక రంగం లో అడుగుపెట్టారు. తను నమ్మిన మానవతా సిద్ధాంతాల మనుగడ కోసం అహర్నిశలు శ్రమించి, విలువలతో కూడిన కథనాలు ప్రసారం లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకున్నారు. ప్రజాసేవ పట్ల నిబద్ధతతో దశాబ్దాలపాటు వివిధ పత్రికల్లో పని చేశారు. ఆయన వార్తల్లో ఉన్న స్పష్టత, కథనాల్లో ఉన్న సామాజిక స్పృహ ఎంతో మందిని ప్రభావితం చేసింది. నారాయణ రెడ్డి వార్త, సాక్షి దినపత్రికలో ఇబ్రహీంపట్నం, మెట్పల్లి మండలాలకు జర్నలిస్టుగా పని చేశారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో ఒప్పంద ఉద్యోగులు గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విధులు నిర్వహించారు. ఆయన అంత్యక్రియలు గురువారం రోజున నిజామాబాద్‌లో జరిగాయి. తన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ విషాద సమయంలో తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వర్షానికి కూలిన ఇల్లు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 26 :** గత రెండు రోజులుగా ఏడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఓ ఇల్లు కూలిపోయింది ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఆటో కార్మికుడు గుండం శ్రీనివాస్ పెంకుటిల్లు పై కప్పు శనివారం వేకువ జామున కూలిపోయింది. దీంతో వారి కుటుంబానికి నీడ లేకుండా అయ్యింది. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఏవరులేకపోవటంతో ప్రాణాపాయం నుండి క్షేమంగా బయటపడ్డారు, లేకుంటే ప్రాణనష్టం జరిగి ఉండేది. ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ ఈవో ప్రవీణ్ సిబ్బంది .కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్ని బాబు, మాజీ ఉపసర్పంచ్ ద్యాగం లక్ష్మినారాయణ పందిర్ల శ్రీనివాస్ గౌడ్, గంట బుచ్చగౌడ్ తదితరులు కలిసి పరామర్శించారు. జరిగిన ఘటనను స్థానిక తహసిల్దార్ సుజాత కు నివేదించినట్లు ఈవో ప్రవీణ్ తెలిపారు,

## ధర్మపురిలో బీజేపీ శ్రేణుల సంబరాలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 26 :** భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అత్యధిక కాలం కొనసాగుతూ, ఇందిరా గాంధీ రికార్డును కూడా బద్దలు కొట్టినటువంటి సందర్భంగా, బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో, శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక నంది చౌక్ వద్ద టపాకాయలు పేల్చి సంబరాలు జరుపారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ మన దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని ప్రజలు ఎంతో ఇష్టంతో ఎన్నుకున్న నాయకుడని, ప్రజల నమ్మకాన్ని గెలుచుకొని ఇంకా ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారని, అవినీతి మచ్చలేని మహారాజుగా, శత్రుద్దేశాలకు సింహ స్వప్నంగా, 140 కోట్ల మంది ప్రజల మనసును గెలుచుకున్న మహానీయుడు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందస్ సత్య నారాయణ, సీనియర్ నాయకులు బండారి లక్ష్మణ్,పోగుల గుండయ్య, బెజ్జరపు లవన్, పల్లెర్ల సురేందర్,స్థంభంకాడి శ్యామ్,తోట శ్రీనివాస్, రాయిల్ల రవి కుమార్ సిందే,నారవేని మూర్తి,బాకీ రాజేష్,పట్టణ ఉపాధ్యక్షులు ఆప్పం మల్లేష్, సు%శీ%కు మధు, సుదన్, బాకీ అనిల్,కార్యదర్శి ఠాగూర్ రాకేష్,కోశాధికారి సంగి రాజేష్,కలకోటి రాజు,కాసేట్టీ హరీష్,నర్సయ్య,బత్తిని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో గ్రంథాలయాల నిర్వహణ జరగాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 26:** ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ నిర్వాహణ కార్యక్రమం ను పాఠశాల సముదాయ సమావేశంలో భాగంగా శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సీతా లక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయం పాఠశాలలకు జ్ఞాన సముపార్జన కేంద్రాలని, ప్రతి పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ ,శీలం రాజేష్,మోటూరి నరేష్ మరియు సి ఆర్ పి నరేడ్ల సత్యనారాయణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పైడిపల్లి జిపి కార్యదర్శి సంతకం ఫోర్జరీ

**-ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి మోసం**

**చురకలు, విలే ఖరి, వెల్గటూర్, జులై 26 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి గంగాధర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి ఓ ఇంటిని రేజిస్ట్రేషన్ చేయించి న సంఘటన వెలుగుచూసింది. ఈ విషయం పై పైడిపల్లిజీపీ కార్యదర్శిగంగాధర్ శనివారం వెల్గటూర్ పోలీసులకు పిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే పైడిపల్లి గ్రామానికి చెందిన క్యాతం బుచ్చయ్య 1-86,నం గల ఇంటిని తనసంతకం ఫోర్జరీ చేసి, నకిలీ జిపి స్థాంపులతో డాక్యుమెంట్స్ తయారుచేసి గిఫ్ట్ డిడి ద్వారా తండ్రి నుండి కుమా రుడి పేరున రిజస్ట్రేషన్ చేసిన ట్లు గుర్తించడంతో ఈ విషయం బయట పడింది. ఇలా తన సంతకం ఫోర్జరీ చేసి గుర్తు తెలియని వ్యక్తులు మరిన్ని మోసాలకు పాల్పడి ఉంటారన్న అనుమానం తో కార్యదర్శి నకిలీ డాక్యుమెంట్లతో పోలీస్టేషన్ లో పిర్యాదు చేసి నిందితులను పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షునికి అభినందనల వెల్లువ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 26 :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులైన దుమాల శ్రీకాంత్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం అద్యక్షులు బొప్ప దేవయ్య సంఘం ప్రతినిధులు పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. మున్నూ రు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ తో పాటు జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్రెడ్డి కోశాధికారి తడకల దేవరాజు, లక్ష్మణ్ , సురేష్ తదితరులు కలిసి ఆయనకు అబినందనలు తెలిపారు,

# దుబాయిలో చిక్కుకున్న నిజామాబాద్ జిల్లా యువకుడు

## -యూరప్ ఉద్యోగ ప్రయత్నంలో దుబాయి లో చిక్కుకుపోయాడు




**చురకలు విలేఖరి, నిజామాబాద్, జూలై, 26:** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడిగెల కు చెందిన మండిజాల గంగా ప్రసాద్ దుబాయి లో 'ఇల్లు కిరాయి ఒప్పందం' విషయంలో బాధితుడయ్యాడు. రిక్రూటింగ్ ఏజెంట్ల ముఠా అతని పేరుతో 'ఇల్లు కిరాయి ఒప్పందం' చేయించి, అతని పేరు మీద పోస్ట్ డేటెడ్ చెక్కులు జారీ చేయించారు. ఫలితంగా అతని మీద షార్జా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదై, 27 వేల దిర్హాముల జరిమానా విధించారు. అందులో 4 వేల దిర్హాములు చెల్లించి బెయిల్‌పై బయటపడినా, మిగతా 23 వేల దిర్హాములు (సుమారు ?5.4 లక్షలు) చెల్లించాల్సిన పరిస్థితిలో దుబాయి లోనే చిక్కుకుపోయాడు.

**దుబాయి ఎయిర్‌పోర్ట్ లో అడ్డుకున్నారు**

2025 ఏప్రిల్ 13న ఇండియాకు తిరిగిరావడానికి ప్రయత్నించిన గంగాప్రసాద్‌ను, దుబాయి ఎయిర్‌పోర్ట్ వద్ద ఇమ్మిగ్రేషన్ అధికారులు ట్రావెల్ బ్యాన్ ఉన్నదని అడ్డుకుని, షార్జా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఏప్రిల్ 15న షార్జా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అతన్ని కోర్టుకు తీసుకెళ్లారు. కోర్టు ఏప్రిల్ 21న బెయిల్ మంజూరు చేసినా, జరిమానా పూర్తిగా చెల్లించకపోవడంతో ప్రయాణ నిషేధం కొనసాగుతోంది.

**మోసం చేసిన మ్యాన్ పవర్ ఏజెంట్లు**

నిజామాబాద్ జిల్లా మచ్చర్ల గ్రామానికి చెందిన ఒకరు, హైదరాబాద్ అమీర్‌పేట కు చెందిన మరొకరు ముఠాగా ఏర్పడిన ఇద్దరు ఏజెంట్లు గంగా ప్రసాద్‌కి యూరప్ వీసా వేయిస్తామంటూ మాయ మాటలు చెప్పి భారత్ లో, దుబాయి లో విడతలవారీగా ?8.77 లక్షలు వసూలు చేశారు. తర్వాత అతనికి దుబాయి లో ఒక డమ్మీ కంపెనీలో 'ఐటీ మేనేజర్' వీసా ఇప్పించారు. నిజానికి అతను గత రెండేళ్లుగా వంటమనిషిగా పనిచేస్తూ జీవనం వెళ్లదీస్తున్నాడు.

**బాధితుడి కుటుంబం విజ్ఞప్తి**

బాధితుడి తండ్రి బోజన్న, అన్న సాయి ప్రసాద్ సహాయం కోసం శుక్రవారం (25.07.2025) హైదరాబాద్ ప్రవాసీ ప్రజావాణి లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై ఛైర్మన్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లను ప్రవాసీ కౌంటర్ దగ్గర కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. వారి వెంట అమరేందర్ బొజ్జ, పి. సునీల్ కుమార్ రెడ్డి ఉన్నారు. దుబాయి లోని ఇండియన్ కాన్సులేట్ ద్వారా న్యాయ సహాయం (లీగల్ ఏడ్) అందించాలని, తన కుమారుణ్ణి తక్షణమే స్వదేశానికి తీసుకురావాలని భోజన్న కోరారు. తన కుమారుడికి జరిగిన మోసంపై ఇద్దరు ఏజెంట్లపై భారత శిక్షాస్మృతిలోని సంబంధిత సెక్షన్ల కింద, వలస చట్టాల కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భోజన్న, సీఎం ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ డా. చిన్నారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. స్పందించిన చిన్నారెడ్డి, తగిన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కు సూచిస్తూ లేఖ రాశారు.

# ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణంపై అధికారుల నిర్లక్ష్యం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 26.:** రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యంపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 2018లోనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేసినా, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2025లో అనుమతినిచ్చినా ప్రాజెక్టు ఇంకా ప్రారంభ దశలోనే ఉండటంపై ఆయన జిల్లా కలెక్టర్‌కు తీవ్ర స్వరంతో లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలోని వేలాది మంది కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రమే అందుబాటులో ఉండటంతో కార్మికులు పెద్ద రోగాల బారిన పడితే హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రజా ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన ఈ ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యం పరిపాలనా సమన్వయం లోపానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ప్రాజెక్టు పనులను తక్షణమే ప్రారంభించేలా ఈఎస్ఐ, రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు. సైట్ ఏర్పాటు, నీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలతో పాటు ఇతర అనుమతులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టు ఆలస్యానికి గల కారణాలను తెలుసుకునేందుకు అన్ని సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి, పనుల పూర్తికి నిర్దిష్ట గడువులు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. రామగుండం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని మండిపడిన ఎంపీ వంశీకృష్ణ ఈ ప్రాజెక్టును ఇకపై ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయబోమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పనులు ప్రారంభించకపోతే తాను స్వయంగా రంగంలోకి దిగి ఆందోళన చేస్తానని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు తన పోరాటం ఆగదని ఆయన తేల్చిచెప్పారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో

# ఎన్సీసి కెడెట్లకు కు "ఏ" సర్టిఫికెట్స్ పంపిణీ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 26:** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి దేశభక్తి పెంపొందించాలని మరియు దేశం పట్ల విధేయతను ప్రదర్శించాలని తద్వారా వారికి సమాజంలో ఉత్తమమైన గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశా లలో వేడుకగా నిర్వహించినటు వంటి ఎన్సిసి ఏ - సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాలలో సైతం పాల్గొని అవగాహన పెంచుకోవాలని తెలిపారు ముఖ్యంగా సమాజంలో పలు కార్యక్రమాలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దేశం పట్ల విధి నిర్వహణను చక్కగా నిర్వర్తించాలని మరియు హక్కులను సకాలంలో వృధా కాకుండా చూసుకోవాలని వారు సూచించారు. ఎన్సిసి ద్వారా దేశ సమగ్రతను పెంపొందించడమే కాకుండా దేశంలో చోటుచేసుకునేటువంటి పలు పరిణామాలను సైతం అరికట్ట వచ్చని వారు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడం లక్ష్యంగా పాఠశాలలో ఎన్సిసి కార్యకలాపాలను చాలా దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందని మరియు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో పలు పరీక్ష నిర్వహించి వారిని ఇతర స్థాయిలకు పంపించడం జరుగుతుందని వారు తెలిపారు. ఇటీవల కాలంలో పాఠశాల ప్రాంగణంలో ఎన్సిసి అధికారులుచే నిర్వహింపబడినటువంటి ఏ సర్టిఫికెట్ పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన 46 మంది. విద్యార్థులకు ఏ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఆరెంజ్ అలర్ట్ (జాగ్రత్త)

**- రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**-మార్కెట్ కమిటీ చెర్మేన్ షేక్ సాబేర బేగం గౌస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 26 :** తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడుతున్నందున ప్రజలు మరియు రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పొలాల వద్ద రైతులు కరెంటు స్టార్టర్లు కరెంటు వైర్లను కరెంటు స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలని భారీ వర్షాలు వరదలు ఆపద సమయాల్లో జిల్లా అధికారులకు తెలియజేయాలని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయాల్లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ 24/7 నెంబర్ ను 9398684240 కాల్ చేయాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పాఠశాలకు నిత్యవసర సరుకులు అందజేత




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 26. :** కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలోగల రాజాపూర్ పాఠశాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి గడ్డి సతీష్ కావ్య దంపతులు పెళ్లిరోజు సందర్భంగా మధ్యాహ్న భోజన వారికి నిత్యవసర సరుకులను విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి శనివారం అందజేశారు. అలాగే ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు హిందీ పుస్తకాలను6000 రూపాయల విలువ చేసే అందజేయడం జరిగింది. తమ సొంత ఊరి పాఠశాలకు మానవత దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజమౌళి ఉపాధ్యాయులు సమత తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం, ఆర్థిక సహాయం అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 26 :** కమాన్ పూర్ మండల కేంద్రం చెందిన ఉమ్మాళ్ళ ఓదెలు కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు బియ్యాన్ని సుందరం ఫౌండేషన్ ద్వారా మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో అందజేశారు. ఓదెలు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 1500 రూపాయలు నగదు తో పాటు బియ్యం బస్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, చంద్రశేఖర్ ,కుక్క వరప్రసాద్, నరికే మల్లేష్, కోరే బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమాతో కుటుంబాలకు ధీమా

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 26. జీవిత బీమా తో కుటుంబాలకు ధీమా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజిఎం గంగుల సతీష్ కుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన పులిపాక ముండయ్య కుటుంబానికి 4 లక్షల 3,500 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సూరెన్స్ కంపెనీలో 30 వేల రూపాయల ప్రీమియం కట్టి పాలసీ మొండయ్య తీసుకున్నాడు. రెండు సంవత్సరాల అనంతరం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో నామిని అయినటువంటి అమృతకు భీమా చెక్కును అందజేయడం జరిగింది.

### విద్య,వైద్య రంగాల్లో

## మౌలిక మార్పులకు శ్రీకారం



**చురకలు విలేఖరి తిమ్మాపూర్ జూలై 26:** విద్య, వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందని చెప్పారు. అందులో భాగంగానే పాఠశాలల్లో ముఖ్యంగా మోడల్ స్కూళ్లల్లో ఆన్ లైన్ తరగతులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగానే ఆన్ లైన్ తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నూతన విధానం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థం చేసుకోవడమే కాకుండా సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఒక పాఠాన్ని మళ్లీ వినేందుకు వీలుకలుగుతుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భవిష్యత్తును నిర్దేశించుకోవాలన్నారు.సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపిస్తున్నారంటూ ఎమ్మెల్యే కొనియాడారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. సెలవు రోజుల్లో విద్యార్థులకు పూర్తిగా ఆటలకే పరిమితం కాకుండా చదువు కోసం కొంత సమయం వెచ్చించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచించారు. గ్రాడ్యుయేషన్ మంచి పై చదువులకు వెళ్లాలంటే ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. కష్టపడి చదివే విద్యార్థులు భవిష్యత్తులో బాగుపడతారని, మంచి జీవితాన్ని గడపగలుగుతారన్నారు. మోడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విద్యార్థులకు గణితం, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. అలాగే విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఆన్ లైన్ తరగతుల ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధంరాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ఆన్ లైన్ తరగతుల ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు.

# ‘దుద్దిళ్ల ‘ కుటుంబానికి రుణపడి ఉంటా

### కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 26 :** దుద్దిళ్ళ కుటుంబానికి రుణపడి ఉంటా అని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన వైనాల రాజు మరియు కమిటీ డైరెక్టర్లు రోజున కమాన్ పూర్ మండల కేంద్రంలోని దివంగత శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకు పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు లకు కృతజ్ఞతలు అని అన్నారు. తాను ఎఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తానని అలాగే సకాలంలో రైతుల యొక్క ధాన్యం కొనుగోలులో అయ్యేలా చూస్తానని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు అండతో రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. డైరెక్టర్ల తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ పక్క భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని అలాగే నూతన గిడ్డంగి ఏర్పడేలా మంత్రితో మాట్లాడడం జరుగుతుందని అన్నారు.చైర్మన్ వైనాల రాజు వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు ఇనగంటి భాస్కరరావు, ముస్కుల నరేందర్ రెడ్డి, సురభి జగన్ మోహన్ రావు, పుల్లెల సతీష్ ,సిద్ధం మురళి, గుగులోతు ప్రవీణ్ నాయక్, బుచ్చారావు, గుండా భాస్కర్, గుమ్మడి వెంకన్న, ఆ రెల్లి శ్రీనివాస్, తోపాటు భద్రపు శంకర్ చొప్పరి శేఖర్, అనవేనసది, మాతంగి సది, గండేపల్లి రవి, బొజ్జ సతీష్ , లలు గుండేటి రమేష్ , కామెర నరేష్,తదితరులు ఉన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయండి

### -చాడ వెంకటరెడ్డితో కలిసి జిల్లా ఇంచార్జీ మంత్రి -తుమ్మల నాగేశ్వరరావుకు సిపిఐ నేతల వినతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 26:** అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార శాఖ మరియు కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు శని వారం హైదరాబాద్ లోని సచివాల యంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తో కలిసి సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జెడ్పీటీసీ అందె స్వామి, సిపిఐ చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి,మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ లు మంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించడం సంతోషకరమైనప్పటికీ, చిగురు మామిడి మండలంలో అనేకమంది అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఓసి కులాలకు చెందిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని,మండలంలో అనేకమందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఇల్లు నిర్మించుకోవడానికి సొంత స్థలాలు ఉండి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందినవారు కావడంతో ఇండ్లు నిర్మించుకోలేని దుస్థితిలో ఉన్నారని, ప్రభుత్వం అసలైన అర్హులను గుర్తించి మరిన్ని ఇండ్లు మంజూరు చేయాలని చాడ వెంకటరెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకవెళ్లారు.అసలైన అర్హులు గుడిసెల్లో నివాసముండే వారికి మంజూరు చేస్తున్నామని అలాంటి వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తెస్తే మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# కౌశిక్ రెడ్డికి మతిభ్రమిస్తే మెంటల్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 26 :** హుజురాబాద్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఉద్దేశించి చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తూ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ నేడు మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. హుజురాబాద్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి మీద చేసిన నిరాధార ఆరోపణలను జిల్లా కాంగ్రెస్ పక్షాన, జిల్లాకు చెందిన శాసనసభ్యులుగా తీవ్రంగా ఖండిస్తున్నాం.ఫోన్ టాపింగ్ పాల్పడింది, దానిని తెలంగాణకు పరిచయం చేసిందే బిఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ ద్వారా రాజకీయ మంత్రులను, రాజకీయ నాయకులను, సినీ నటుల ఫోన్లను, కాంట్రాక్టర్ల ఫోన్లను హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ఎవరిని వదలకుండా ట్యాప్ చేశారుటెర్రరిస్టుల నెపంతో ఫోన్ టాపింగ్ కు పాల్పడినారు, ప్రభుత్వానికి, కోర్టులకు దొరకకుండా జాగ్రత్తపడి ఆధారాలను, రికార్డులను ధ్వంసం చేశారు ఏదో విధంగా వార్తల్లో నిలవాలని దురుద్దేశంతో కౌశిక్ రెడ్డి ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారు ప్రతి మనిషికి కొన్ని హద్దులు ఉంటాయి, సొంత భార్య ఫోన్లను టాపింగు చేసిన నీచ చరిత్ర బిఆర్ఎస్ నాయకులదికౌశిక్ రెడ్డికి మతి భ్రమిస్తే మెంటల్ ఆసుపత్రి వెళ్లి వైద్యులను సంప్రదించాలి, పిచ్చి ముదిరితే ప్రజలే నిన్ను తరిమి కొడతారు.నీపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని జైలుకు పంపడం ఖాయం రేవంత్ రెడ్డి గారు ఆయన జీవితంలో ఎంతో కష్టపడి సామాన్య కార్యకర్త స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన గొప్ప నేత కేటీఆర్ ఫామ్ హౌస్ పై డ్రోన్ ఎగురవేశారని రేవంత్ రెడ్డి గారిని 14 రోజుల రిమాండ్ పంపినారు రేవంత్ రెడ్డి గారిపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు ఉంటే చూపించాలి, జడ్పీటిసి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు 26 సంవత్సరాల ప్రస్థానంలో ఆయన తన గొప్ప వ్యక్తిత్వంతో ఎదిగినారు తప్ప నీలా లుచ్చా రాజకీయాలు చేయలేదు కెసిఆర్ కేటీఆర్ దగ్గర మార్కులు పొందడానికి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై ఆరోపణలు చేస్తున్నాడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పిచ్చి కలలు కంటూనాడు.మేడిపల్లి సత్యం గారు మాట్లాడుతూ.. పాడి కౌశిక్ రెడ్డి గారు పిచ్చి కుక్క కరిచినట్లుగా మాట్లాడుతున్నాడు, ఒక ఎమ్మెల్యేగా కాకుండా ఒక వీధి రౌడీలాగా కళ్ళు కాంపౌండ్లో మాట్లాడుకునే చిల్లర వెధవలాగా మాట్లాడుతున్నాడు, కౌశిక్ రెడ్డి వ్యవహారంపై తక్షణమే గౌరవ శాసనసభ స్పీకర్ గారు జోక్యం చేసుకొని ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయవలసిందిగా మేము స్పీకర్ గారిని సవినయంగా వేడుకుంటున్నాము. స్పీకర్ గారు స్పందించకుంటే అసెంబ్లీ ఎదుట గాంధీ విగ్రహం సాక్షిగా నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనకాడము.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మద్దతుతో కొనసాగుతున్న ముఖ్యమంత్రి గారి పట్ల కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చాలా మంది మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయి బిఆర్ఎస్ పార్టీకి మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలే చివరి ఎన్నికలు, బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని కౌశిక్ రెడ్డి పగటి కలలు కంటున్నారు, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో చోటు లేదు నిరాధార, నిబద్ధతలేని ఆరోపణలు చేయడం కౌశిక్ రెడ్డి మానుకోవాలిసాక్షాత్తు ఒక ముఖ్యమంత్రి గారి పట్ల ఈ విధంగా మాట్లాడితే నేటి యువతకు ఎలాంటి మెసేజ్ ఇస్తున్నాడో ఒకసారి ఆలోచించాలిమా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ మరియు తెలంగాణ ప్రజానీకం కౌశిక్ రెడ్డి పట్ల తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు, కౌశికి రెడ్డి తన పద్ధతి మార్చుకోకపోతే బట్టలు ఊడదీసి కొట్టవలసి వస్తుంది.ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.జరగబోయే పరిణామాలకు బిఆర్ఎస్ నాయకత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరుపట్ల క్రిమినల్ కేస్ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలైన మేము నేడు పోలీస్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేస్తున్నాం.కేవలం 20 సంవత్సరాల లోపల ఏ ముఖ్యమంత్రి కి లేని రికార్డు సృష్టించి జెడ్పిటిసిగా, శాసనమండలి సభ్యునిగా, శాసనసభ్యులుగా ఎంపీగా, ముఖ్యమంత్రి హోదా వరకు ఎదిగిన రేవంత్ రెడ్డి గారు తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అలాంటి ముఖ్యమంత్రి వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా ఆరోపణలు చేస్తే ఎవరు సహించడానికి సిద్ధంగా లేరు.కౌశిక్ రెడ్డి భాష నడవడిక సభ్య సమాజం తలదించుకునేలా ఉంది.రాజకీయంలో హుందాగా ఉండాలని కెసిఆర్ అన్నారు. మరి ఇప్పుడు కౌశిక్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి..బిఆర్ఎస్ పార్టీ ఇలాంటి రాజకీయాలను ప్రోత్సహించ వద్దనుకుంటే వెంటనే కౌశిక్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నాము.